**WANTED**

**జిల్లాల వారీగా ఉమ్మడి జిల్లా బ్యూరోలు/ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ / మండల రిపోర్టర్లు కావలెను.**

తెలంగాణ అస్తిత్వానికి మార్గదర్శిగా, ప్రజా గొంతుకగా మీ ముందుకు వస్తున్న "వారధి తెలుగు దినపత్రిక" లో పనిచేయుటకు ఉమ్మడి జిల్లా బ్యూరోలు/ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ /మండల రిపోర్టర్లు ను ఆహ్వానిస్తోంది. అనుభవం, తెలుగు భాషపై పట్టు ఉన్న వారు.. ఆసక్తి గల వారు సంప్రదించవచ్చు.

**సంప్రదించాల్సిన నెంబర్లు:**
**9492580091**

facbook.varadhinews.com

# వారధి

తెలుగు దిన పత్రిక

www.varadhinews.com

సంపుటి:2
సంచిక:66
మంగళవారం,
17.09.2024



# రాజీవ్ విగ్రహం జోలికి.. ఎవడొస్తాడో రండి రా..!

- తారీఖు చెప్పండి బిడ్డా.. మీ సంగతి తేలుస్తా
- మీ ఫామ్‌హౌస్‌లలో జిల్లేళ్లు మొలిపిస్తా
- అడ్డగోలుగా మాట్లాడితే చూస్తూ ఊరుకుంటామనుకున్నారా..?
- రాజీవ్ గాంధీ లేకపోతే కేటీఆర్ మంత్రి అయ్యేవాడా
- గుంటూరులో ఇడ్లీ, వడ అమ్ముకునేటోడివి
- గ్రామ స్వరాజ్యాన్ని సాకారం చేసిన నేత రాజీవ్ గాంధీ
- ఆడబిడ్డలకు రాజ్యాధికారం కల్పించిన గొప్ప వ్యక్తి
- సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు
- సచివాలయం ఎదుట రాజీవ్‌గాంధీ విగ్రహావిష్కరణ

**వారధి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణ సచివాలయం ఎదుట ఏర్పాటు చేసిన మాజీ ప్రధాని, దివంగత రాజీవ్ గాంధీ విగ్రహాన్ని సీఎం రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన సభలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. దేశ ప్రజల కోసమే రాజీవ్ గాంధీ ప్రధాని పదవి చేపట్టారని, ప్రజలకు 18 ఏళ్లకే ఓటు హక్కు కల్పించారని గుర్తు చేశారు. రాష్ట్రానికి గ్రామాలే పట్టుకొమ్మలని మహాత్మా గాంధీ అన్నారు. గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని సాకారం చేసిన నేత రాజీవ్ గాంధీ. 72, 73వ రాజ్యాంగ సవరణ ద్వారా నేరుగా గ్రామాలకు నిధులు కేటాయించారు. ఆడబిడ్డలకు రాజ్యాధికారం ఇచ్చారు. ఐటీ రంగాన్ని దేశానికి పరిచయం చేశారని తెలిపారు. త్యాగం అంటే ఏంటో ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత తనపై ఉందన్నారు. రూ.వేల కోట్ల సంపదను దేశం కోసం త్యాగం చేసిన నాయకుడు, స్వాతంత్ర్యం కోసం జైలుకు వెళ్లిన వ్యక్తి, స్వాతంత్ర్యం తర్వాత దేశాన్ని ఐక్యంగా ఉంచిన నేత నెహ్రూ అని కొనియాడారు. ఆయన కట్టిన ప్రాజెక్టులు ఇప్పటికీ ఆయన పనితనానికి సజీవ సాక్ష్యాలుగా ఉన్నాయని గుర్తు చేశారు. నెహ్రూ అధికారంలో ఉన్నప్పుడు ఇందిరా గాంధీ ఏ బాధ్యత తీసుకోలేదన్న సీఎం, కొందరు మాత్రం తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకొని మంత్రి పదవులు పొందుతున్నారని పరోక్షంగా విపక్షాలను విమర్శించారు.

**గుంటూరులో ఇడ్లీ, వడ అమ్ముకునేటోడివి..**

బ్యాంకులను ప్రభుత్వ పరం చేసి పేదలకు ఇందిరా గాంధీ మంచి చేశారని, లక్షల ఎకరాల భూములను పేదలకు పంచి పెట్టింది ఇందిరా గాంధీ కాదా అని ప్రశ్నించారు. దేశంలో రిజర్వేషన్లు తెచ్చింది కాంగ్రెస్ పార్టీ కాదా

..మిగతా 2 లో



# అక్టోబర్‌లో కొత్త రేషన్ కార్డులు

- లబ్ధిదారుల నుంచి దరఖాస్తుల స్వీకరణ
- అర్హులైన ప్రతి ఒక్కరికీ అందజేస్తాం
- నిత్యావసరాలకు రేషన్ కార్డు, ఆరోగ్యానికి హెల్త్ కార్డు
- రెండింటినీ విడివిడిగా అందిస్తాం
- పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- అర్హులెవరన్నది త్వరలో నిర్ణయిస్తాం
- సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

రాష్ట్రంలో దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న అర్హులైన కుటుంబాలకు రేషన్ కార్డు నిత్యావసర సరకులకు, హెల్త్ కార్డు ఆరోగ్యానికి ఉపయోగపడేలా విడివిడిగా అందజేయబోతున్నామని పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్ ఎర్రమంజిల్ జలసౌధలో ఇవాళ తన అధ్యక్షతన కొత్త రేషన్ కార్డులు, హెల్త్ కార్డుల జారీపై మంత్రివర్గ ఉపసంఘం 4వ భేటీ జరిగింది. ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, పౌర సరఫరాల శాఖ కమిషనర్ డీఎస్ చౌహాన్, సంయుక్త సంచాలకులు ప్రియాంక ఆల, ఇతర అధికారులు పాల్గొన్నారు. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల సంఖ్య, కొత్త రేషన్ కార్డులు, హెల్త్ కార్డుల పంపిణీ, ఇతర మార్గదర్శకాలపై విస్తృతంగా చర్చించారు. ఎన్నికల్లో

..మిగతా 2 లో

# తెలంగాణ తల్లిని అవమానిస్తారా..?

- రాజీవ్‌గాంధీ విగ్రహావిష్కరణ తెలంగాణ అస్తిత్వాన్ని తాకట్టుపెట్టడమే
- సీఎం రేవంత్‌ది సిగ్గుమాలిన చర్య
- ఢిల్లీ మెప్పు కోసం తెలంగాణ ఆత్మ తాకట్టు
- అస్తిత్వంతో పెట్టుకున్న వాళ్లకు రాజకీయ సమాధే
- మేమొచ్చాక గాంధీ భవన్‌కు తరలిస్తాం
- బీఆర్ఎస్ నేత కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు
- నేడు రాష్ట్రంలోని తెలంగాణ తల్లి విగ్రహాలకు పాలాభిషేకం



**వారధి, స్టేట్ బ్యూరో:**

రాష్ట్ర సచివాలయం, తెలంగాణ అమర జ్యోతి మధ్యలో ఉండాల్సిన తెలంగాణ తల్లి విగ్రహం స్థానంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ గాంధీ విగ్రహాన్ని పెట్టడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది తెలంగాణ అస్తిత్వాన్ని తాకట్టు పెట్టే సిగ్గుమాలిన చర్య అంటూ మండిపడ్డారు. కాంగ్రెస్ సీఎం రేవంత్ రెడ్డి చర్యకు నిరసనగా రేపు 17-09-2024 మంగళవారం

..మిగతా 2 లో

# సంక్షోభంలో సంక్షేమ హాస్టళ్లు..

- సమస్యలకు నిలయాలుగా గురుకులాలు
- కాంగ్రెస్ పాలనలో పతానవస్థలో విద్యావ్యవస్థ
- భారీగా పెరుగుతున్న డ్రాపౌట్స్
- ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలి
- సీఎం రేవంత్ రెడ్డికి హరీశ్‌రావు లేఖ



**వారధి, స్టేట్ బ్యూరో:**

రాష్ట్రంలోని విద్యావ్యవస్థ, గురుకులాలు, సంక్షేమ వసతి గృహాలు సమస్యలతో సతమతమవుతున్నాయని, వాటన్నింటిని వెంటనే పరిష్కరించాలని మాజీ మంత్రి హరీశ్‌రావు కోరారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఆయన బహిరంగ లేఖ రాశారు. దేశ భవిష్యత్తు తరగతి

..మిగతా 2 లో



# ప్రపంచ ఫార్మా క్యాపిటల్‌గా హైదరాబాద్

- జీనోమ్ వ్యాలీకి మరిన్ని పెట్టబడులు
- ఫార్మా కంపెనీలకు ప్రోత్సాహకరాలు, సకల వసతులు కల్పిస్తున్నాం
- పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు
- పలు కంపెనీల ప్రతినిధులతో చర్చలు

**వారధి, స్టేట్ బ్యూరో:**


హైదరాబాద్ బ్రాండ్‌ను ప్రపంచంలోనే ఫార్మా కంపెనీల క్యాపిటల్‌గా తీర్చిదిద్దుతామని పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. సోమవారం నాడు జీనోమ్ వ్యాలీలో

..మిగతా 2 లో

# ఖైరతాబాద్ గణేశుడికి కాసుల వర్షం

- పదిరోజుల్లో రూ.70 లక్షల ఆదాయం
- ప్రకటనల రూపంలో మరో రూ.40 లక్షలు
- సీసీ కెమెరాల పర్యవేక్షణలో హుండీల లెక్కింపు
- నేడు మధ్యాహ్నం 2 గంటలలోపు నిమజ్జనం
- బాలాపూర్ లడ్డూ వేలంపాటకు నిబంధనలు

..మిగతా 2 లో



# సిద్ధార్థ్, అదితి రావుల పెళ్లి ఆ గుడిలోనే ఎందుకు..?

- 400 ఏళ్ల నాటి గుడి రహస్యం ఏంటో తెలుసా
- అదితి రావు తాత ఒకప్పటి వనపర్తి రాజు

2 లో

# జమిలి ఎన్నికలు అసాధ్యం

- రాజ్యాంగం ప్రకారం సాధ్యం కాదు
- కనీసం ఐదు సవరణలు అవసరం
- కాంగ్రెస్ నేత చిదంబరం కీలక వ్యాఖ్యలు

2 లో

# నా హత్యకు రేవంత్ కుట్ర..

- ఈటల నుంచి రూ.25 కోట్లు
- నా ఇంటిపై సీఎం దాడి చేయించారు
- రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ లేదు
- ప్రభుత్వ హామీలపై ప్రజల తరపున ప్రశ్నిస్తే చంపుతారా
- తెలంగాణ కోసం నేను చావడానికైనా సిద్ధం
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు



**వారధి, స్టేట్ బ్యూరో:**

తనను హత్య చేయించేందుకు సీఎం రేవంత్ రెడ్డి కుట్ర చేశాడని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. తనను హత్య చేసే అవకాశం ఉందన్న అనుమానం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజల కోసం చనిపోవడానికి తాను సిద్ధంగా ఉన్నానన్నారు. కానీ కాంప్రమైజ్ మాత్రం కానన్నారు. ఈ రోజు తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు.. పాడి కౌశిక్ రెడ్డి ఇంటిపై దాడికి తానే పంపించానని నిన్న సీఎం చెప్పారన్నారు. స్వయంగా ఎమ్మెల్యే ఇంటిపై దాడికి పంపించామని సీఎం చెప్పడం సిగ్గుచేటన్నారు. రాష్ట్రంలో అసలు లా అండ్ ఆర్డర్ ఉందా? అని ప్రశ్నించారు. తనను ఎందుకు హత్య చేయాలని అనుకుంటున్నారో సీఎం

..మిగతా 2 లో

# తెలంగాణ ప్రజాపాలన దేనికోసం

- ఎవరికి భయపడి విమోచన దినోత్సవం పేరు మార్పు
- తెలంగాణ చరిత్రను కనుమరుగు చేస్తున్నారు
- కేంద్ర మంత్రి బండి సంజయ్
- పోరాట యోధుల చరిత్రను జాతి ఎన్నటికీ మరువదు
- మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్



..మిగతా 2 లో

వారధి
తెలుగు దిన పత్రిక
www.varadhinews.com
GENERAL NEWS
జనరల్ న్యూస్

# అక్టోబర్‌లో కొత్త రేషన్ కార్డులు

మొదటిపేజీ తరువాయి



చర్చించారు. ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీ నేపథ్యంలో కొత్త రేషన్ కార్డులు, హెల్త్ కార్డులు జారీపై విధివిధానాలు, ప్రస్తుతం ఉన్న పరిస్థితులు, నిబంధనలు, ఏ విధంగా సాఫీగా ముందుకు వెళ్లాలన్న అంశాలపై తాము చర్చించామని ఉత్తమ్ తెలిపారు. కొత్త రేషన్ కార్డులకు సంబంధించి అక్టోబర్ మాసంలో లబ్ధిదారుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తామని ప్రకటించారు. రేషన్ కార్డుల జారీకి సంబంధించి తుది ప్రక్రియ, ఖరారు ఈ నెలాఖరులో పూర్తి చేస్తామని చెప్పారు. ప్రస్తుతం 89.96 లక్షల రేషన్ కార్డులు ఉండగా, లబ్ధిదారులు 2 కోట్ల 81 లక్షల 70 వేల మంది ఉన్నారని ప్రస్తావించారు. అర్హులైన ప్రతి కుటుంబానికీ రేషన్ కార్డులు, హెల్త్ కార్డులు జారీ చేస్తామని మంత్రి ఉత్తమ్ భరోసా ఇచ్చారు.

**అర్హులెవరో త్వరలో నిర్ణయిస్తాం..**

తెల్ల రేషన్ కార్డులకు ఎవరు అర్హులు అనే విషయంలో వచ్చే భేటీలో నిర్ణయిస్తామని మంత్రి పొంగులేటి ప్రకటించారు. అర్హులైన ప్రతి కుటుంబానికి పారదర్శకంగా రేషన్ కార్డులు జారీ చేస్తామని తెలిపారు. రేషన్ కార్డుల జారీ ప్రక్రియ ఎలా ఉండాలన్న అంశంపై రాజకీయ పార్టీలు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు లేఖలు రాశామని చెప్పారు. ఇప్పటి వరకు 16 మంది ప్రజాప్రనిధులు తమ విలువైన సూచనలు, సలహాలు ఇచ్చారని మంత్రి పొంగులేటి వివరించారు. ఆ సహేతుకమైన సూచనలు, సలహాలపై కూడా ఈ భేటీలో చర్చించామని అన్నారు. ప్రధాన విపక్ష బీఆర్ఎస్ ఇచ్చే సూచనల విషయంలో తాము ఎలాంటి భేషజాలకు పోకుండా పరిగణలోకి తీసుకుంటామని స్పష్టం చేశారు. రేషన్ కార్డు, హెల్త్ కార్డు రెండూ కూడా స్మార్ట్ కార్డులు జారీ చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని పొంగులేటి పేర్కొన్నారు.

# తెలంగాణ తల్లిని అవమానిస్తారా..?

మొదటిపేజీ తరువాయి

రాష్ట్రంలోని అన్ని తెలంగాణ తల్లి విగ్రహాలకు పాలభిషేకాలు నిర్వహించాలని పార్టీ శ్రేణులకు కేటీఆర్ పిలుపునిచ్చారు.

**గాంధీభవన్‌కు రాజీవ్ గాంధీ విగ్రహం**

కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ గాంధీ విగ్రహాన్ని పెట్టుకోవాలనుకుంటే తమకు ఎలాంటి అభ్యంతరం లేదని.. కానీ తెలంగాణ తల్లి విగ్రహం పెట్టాల్సిన స్థలంలో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయటాన్ని తాము వ్యతిరేకిస్తున్నామని చెప్పారు. తెలంగాణ సచివాలయం, అమర జ్యోతి మధ్యలో తెలంగాణ తల్లి విగ్రహం ఉండాలని కేసీఆర్ 2023 జులైలోనే ఈ స్థలాన్ని ఎంపిక చేశారని కేటీఆర్ గుర్తు చేశారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం కుసంస్కారంతో తెలంగాణ ఉద్యమానికి సంబంధం లేని వ్యక్తి విగ్రహాన్ని ఆ స్థలంలో ఏర్పాటు చేసిందన్నారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే తెలంగాణ తల్లి విగ్రహం కోసం కేటాయించిన ఆ స్థలంలో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని తొలగిస్తామని కేటీఆర్ స్పష్టం చేశారు. సకల మర్యాదలతో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని గాంధీ భవన్‌కు తరలిస్తామని తేల్చి చెప్పారు. ఎట్టి పరిస్థితుల్లో తెలంగాణ తల్లి విగ్రహం కోసం ఏర్పాటు చేసిన స్థలంలో తెలంగాణ తల్లి విగ్రహం ఉండేలా చర్యలు



తీసుకుంటామని అన్నారు.

**ఢిల్లీ మెప్పు కోసం తెలంగాణ ఆత్మ తాకట్టు**

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే తెలంగాణ ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టి ఢిల్లీకి బానిసత్వం చేస్తారని తాము ముందునుంచే చెప్పామని కేటీఆర్ గుర్తు చేశారు. కేవలం ఢిల్లీ బాసుల మెప్పు కోసమే తెలంగాణను ఆత్మను తాకట్టు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజలు, తెలంగాణ మనోభావాల కన్నా కూడా కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఢిల్లీ బాసుల మెప్పు పొందటమే ముఖ్యమైపోయిందని దుయ్యబట్టారు. రేవంత్ రెడ్డి చర్యను యావత్తు తెలంగాణ సమాజం చీదరించుకుంటున్నా సిగ్గు లేకుండా తెలంగాణ తల్లిని అవమానిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

**వాళ్లకు రాజకీయ సమాధే**

తెలంగాణ అస్తిత్వం, తెలంగాణ ప్రజల ప్రయోజనాల కన్నా కూడా కాంగ్రెస్ నాయకులకు స్వప్రయోజనాలే ముఖ్యమైపోయాయన్నారు. తెలంగాణ ఉద్యమకారులమంటూ గొప్పలు చెప్పుకునే కాంగ్రెస్ నాయకులంతా ఢిల్లీకి గులామ్ లేనని తేలిపోయిందన్నారు. తెలంగాణ ప్రజలా? ఢిల్లీ బాసులా? అంటే కాంగ్రెస్ నాయకులంతా ఢిల్లీ బాసులకే జీ హుజూర్ అంటారన్న విషయం మరోసారి స్పష్టమైందని కేటీఆర్ అన్నారు. తెలంగాణ అస్తిత్వంతో పెట్టుకున్న వాళ్లెవరూ రాజకీయంగా బతికి బట్టకట్టలేదని ఈ సందర్భంగా కేటీఆర్ హెచ్చరించారు.

**తెలంగాణకు బీఆర్ఎస్ మాత్రమే శ్రీరామరక్ష**

తెలంగాణ అస్తిత్వం, తెలంగాణ ప్రయోజనాల విషయంలో బీఆర్ఎస్ మాత్రమే రాజీలేని పోరాటం చేస్తుందన్నారు. ఢిల్లీ బాసుల మెప్పు కోసం కాకుండా.. తెలంగాణ ప్రజల ప్రయోజనాల కోసం బీఆర్ఎస్ ముందు నిలబడుతుందన్నారు. కచ్చితంగా తెలంగాణకు బీఆర్ఎస్ శ్రీరామరక్షగా నిలుస్తుందని స్పష్టం చేశారు.

# సిద్ధార్థ్, అదితి రావుల పెళ్లి ఆ గుడిలోనే ఎందుకు..?

- 400 ఏళ్ల నాటి గుడి రహస్యం ఏంటో తెలుసా
- అదితి రావు తాత ఒకప్పటి వనపర్తి రాజు
- ఈ ఆలయంలో ప్రతి ఏటా 500 పెళ్లిళ్లు

**వారధి, స్టేట్ బ్యూరో:**



బాలీవుడ్ అగ్ర నటి అదితి రావ్ హైదరి తన ప్రియుడు నటుడు సిద్ధార్థ్‌ను (అదితి రావు హైదరీ సిద్ధార్థ్ వెడ్డింగ్) వివాహం చేసుకుంది. గత 4 సంవత్సరాలుగా ప్రేమలో ఉన్న వీరు ఈ మార్చిలో నిశ్చితార్థం చేసుకున్నారు. నిశ్చితార్థం ఎంత సైలెంటుగా చేసుకున్నారో ఇప్పుడు పెళ్లి కూడా ఎలాంటి సందడి లేకుండా చేసుకోవడం అభిమానులను ఆశ్చర్యపరిచింది. తెలంగాణలోని వనపర్తిలోని రంగనాయక స్వామి ఆలయంలో దక్షిణ భారత సంప్రదాయంలో అదితి రావు హైదరీ పెళ్లి చేసుకున్నారు. ఈ ఆలయం సుమారు 400 సంవత్సరాల నాటిది. అదితి కుటుంబానికి ఈ ఆలయంతో ప్రత్యేక అనుబంధం ఉందని చెబుతారు. అదితి రావ్ హైదరీ రాజకుటుంబానికి చెందినవారు. వనపర్తిలో నటి వివాహం జరిగిన ప్రదేశానికి ఆమె తాత ఒకప్పుడు రాజా. అందుకే ఈ ప్రదేశం అదితికి చాలా ప్రత్యేకం. 400 సంవత్సరాల నాటి రంగనాయక స్వామి ఆలయం దాని వాస్తుశిల్పాలు, అందాలకు ప్రసిద్ధి చెందిందని చెప్పొచ్చు. ఇది తెలంగాణ రాష్ట్రం, వనపర్తి, శ్రీరంగాపురం మండలంలోని గ్రామంలో ఉంది. ఈ ఆలయంలో ప్రతి సంవత్సరం 400500 వివాహాలు జరుగుతాయి. ఈ ఆలయంలో వివాహం చేసుకున్న జంటలను ఆశీర్వదించడానికి దేవుడే వస్తాడని నమ్ముతారు. మీరు కూడా ఆలయాన్ని సందర్శించాలనుకుంటే ఉదయం 6 నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు మరియు సాయంత్రం 4 నుండి రాత్రి 8 గంటల వరకు దర్శనం చేసుకోవచ్చు.

**రంగనాయక స్వామి ఆలయ చరిత్ర**

స్థల పురాణాల ప్రకారం, రంగనాయక స్వామి ఆలయం గురించి విష్ణువు స్వయంగా వనపర్తి రాజుకు తెలియజేశాడు. ఒకరోజు విజయనగర రాజు శ్రీరంగ అక్కడికి వెళ్లాడు. అక్కడ ఒక దేవాలయం రాజు దృష్టిని ఆకర్షించింది. తన రాష్ట్రంలో కూడా అలాంటి ఆలయాన్ని నిర్మించాలనుకున్నాడు. ఇంతలో విష్ణువు అతని కలలో కనిపించి గుడి గురించి తెలియజేస్తారు. అంతే కాదు ఆ విగ్రహం గురించి రాజుకు కూడా తెలియజేశారు. మరుసటి రోజు రాజు ఆ విగ్రహం ఉన్న ప్రదేశానికి వెళ్లాలనుకున్నాడు కానీ ఎలా వెళ్లాలో అర్థం కాలేదు. ఇంతలో ఒక డేగ అతన్ని అనుసరించడం ప్రారంభించింది. మొదటి రోజు రాజుకు ఏమీ అర్థం కాలేదు కానీ రెండవ రోజు గరుడుడే అనుసరిస్తున్నాడు అని నిర్ణయించుకున్నాడు. నెమ్మదిగా వారు కొత్తకోట కొండలకు చేరుకోగా అక్కడ విష్ణుమూర్తి విగ్రహం ఉంది. ఆ తరువాత, రాజు తన రాజ్యంలో రంగనాయక స్వామి ఆలయాన్ని నిర్మించారు.



# రాజీవ్ విగ్రహం జోలికి.. ఎవడొస్తాడో రండి రా..!

మొదటిపేజీ తరువాయి

అని అన్నారు. రాజీవ్ గాంధీ సాంకేతిక విప్లవం తీసుకురావడం వల్లే ఇప్పుడు మనం ప్రపంచంతో పోటీ పడగలుతున్నామని, ఆయన వల్లే కేటీఆర్ ఐటీ చదివి అమెరికా వెళ్లారని వ్యాఖ్యానించారు. రాజీవ్ గాంధీ లేకపోయుంటే, గుంటూరులో ఇడ్లీ, వడ అమ్ముకుంటూ తిరిగెటోడివి. గుంటూరులో చదువుకున్న అని చెప్పినవ్ కదా. లేకపోతే, సిద్ధిపేట రైల్వే స్టేషన్‌లో ఛాయ్, సమోస అమ్ముకునేటోడివి. నీకు కంప్యూటర్, ఐటీ జాబ్, ఐటీ మంత్రి పదవి వచ్చాయంటే.. అది రాజీవ్ గాంధీ ఘనతే అని రేవంత్ రెడ్డి అన్నారు.

**పదేళ్లు ఏం చేశారు..**

రాజీవ్ గాంధీ తర్వాత సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ఏ పదవీ తీసుకోలేదని, పదవి త్యాగం అంటే వాళ్లవని ఉద్ఘాటించారు. తెలంగాణ బిడ్డ పీవీని ప్రధానిని చేసింది సోనియా గాంధీ కాదా అని ప్రశ్నించారు. గాంధీ కుటుంబం గురించి కేసీఆర్ కుటుంబానికి తెలుసా, అడ్డగోలుగా మాట్లాడితే చూస్తూ ఊరుకుంటామనుకున్నారా? మీ ఫామ్‌హౌస్‌లలో జిల్లేళ్లు మొలిపిస్తా.. అని తీవ్రంగా స్పందించారు. గత పాలకులు సచివాలయం ముందు తెలంగాణ తల్లి విగ్రహం పెడదామనుకున్నారట, మరి పదేళ్లలో ఎందుకు పెట్టలేదని సీఎం ప్రశ్నించారు. ఫామ్‌హౌస్‌లు కట్టుకోవటానికి, రూ.లక్ష కోట్లు మింగి కాళేశ్వరం నిర్మించటానికి ఉన్న సమయం, తెలంగాణ తల్లి విగ్రహం పెట్టడానికి మాత్రం కేసీఆర్‌కు తీరిక లేదా అని నిలదీశారు. కేసీఆర్ విగ్రహం పెట్టుకోవడానికి ఇక్కడ స్థలం ఉంచుకున్నారని ఎద్దేవా చేశారు. రాజీవ్ విగ్రహాన్ని తొలగించడానికి ఎవడొస్తాడ్రా.. రండి.. చూసుకుందామన్నారు. దమ్ముంటే రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని తొలగించే టైమ్ చెప్పాలని సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, సీతక్క, కొండా సురేఖ, రాజనర్సింహ, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రభుత్వ సలహాదారులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇన్‌ఛార్జి దీపాదాస్ మున్షీ, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తదితరులు హాజరయ్యారు.

# సంక్షోభంలో సంక్షేమ హాస్టళ్లు..

మొదటిపేజీ తరువాయి



గదిలోనే నిర్మితమవుతుందన్న మాటలకు ప్రాధాన్యత ఇచ్చిన కేసీఆర్, రాష్ట్రంలో విద్యావ్యవస్థ బలోపేతానికి అనేక చర్యలు తీసుకున్నారని ఆయన తెలిపారు. ఇందుకోసం బీఆర్ఎస్ హయాంలో పెద్ద మొత్తంలో నిధులు కేటాయించి ఆరోగ్యకరమైన వాతావరణంలో నాణ్యమైన విద్య అందించినట్లు హరీశ్‌రావు పేర్కొన్నారు. కానీ, తొమ్మిది నెలల కాంగ్రెస్ పాలన వల్ల ప్రభుత్వ విద్యావ్యవస్థ పతనావస్థకు చేరుకొందని, పురుగులు లేని భోజనం, పాము కాట్లు, ఎలుక కాట్లు లేని వసతి కోసం తరగతి గదుల్లో ఉండాల్సిన విద్యార్థులు రోడ్డెక్కి నిరసనలు తెలుపుతున్నారని ఆక్షేపించారు. ఒకవైపు టీచర్లు లేని కారణంగా పాఠశాలలు మూతపడుతుంటే మరోవైపు విశ్వాసం సన్నగిల్లడంతో డ్రాపౌట్స్ పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి దారుణం..**

ఈ విద్యా సంవత్సరంలో ఒక్క విద్యార్థి లేని పాఠశాలలు 1864 ఉన్నాయని, 30లోపు విద్యార్థులున్న పాఠశాలలు 9,447 ఉన్నాయని, వందలోపు విద్యార్థులు మాత్రమే ఉన్న పాఠశాలలు 9,609 అని మాజీమంత్రి హరీశ్‌రావు లేఖలో వివరించారు. తొమ్మిది నెలల కాంగ్రెస్ పాలనలో మొత్తం 26,287 ప్రభుత్వ పాఠశాలలకు దాదాపు 20 వేల పాఠశాలల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైందని ఆరోపించారు. ఇక గురుకులాల పరిస్థితి మరింత అధ్వాన్నంగా మారిందని, కేసీఆర్ పాలనలో ఎవరెస్ట్ శిఖరమంత ఖ్యాతి గడించిన గురుకులాలు సమస్యలకు నిలయాలుగా మారాయని మాజీమంత్రి మండిపడ్డారు. గురుకులాల దుస్థితి గురించి కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టింపులేదని సంక్షేమ హాస్టళ్లను, సంక్షోభ హాస్టళ్లుగా మార్చిందని హరీశ్‌రావు ఆక్షేపించారు. ఈ విద్యా సంవత్సరంలో ఇప్పటి వరకు 715 మందికి పైగా విద్యార్థులు ఆస్పత్రుల పాలు కాగా, 40 పైగా మంది ప్రాణాలు కోల్పోయారని హరీశ్‌రావు తెలిపారు. ఇది అత్యంత బాధాకరమైన విషయమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇంత జరుగుతున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం శోచనీయమన్న హరీశ్‌రావు, ప్రభుత్వ పాఠశాలలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకుల సంక్షేమ హాస్టళ్లలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

# ఖైరతాబాద్ గణేశుడికి కాసుల వర్షం

- పదిరోజుల్లో రూ.70 లక్షల ఆదాయం
- ప్రకటనల రూపంలో మరో రూ.40 లక్షలు
- సీసీ కెమెరాల పర్యవేక్షణలో హుండీల లెక్కింపు
- నేడు మధ్యాహ్నం 2 గంటలలోపు నిమజ్జనం
- బాలాపూర్ లడ్డూ వేలంపాటకు నిబంధనలు

**వారధి, స్టేట్ బ్యూరో:**

నగరంలోని శ్రీ సప్తముఖ మహా శక్తి గణపతిగా కొలువుదీరిన ఖైరతాబాద్ బొజ్జ గణపయ్య హుండీ ఆదాయాన్ని నిర్వాహకులు లెక్కించారు. మొత్తం రూ.70 లక్షల ఆదాయం వచ్చినట్లు తెలిపారు. హోర్డింగులు, ఇతర సంస్థల ప్రకటన రూపంలో మరో రూ.40 లక్షల ఆదాయం వచ్చినట్లు వెల్లడించారు. తొలిసారిగా ఖైరతాబాద్‌లో సీసీ కెమెరాల పర్యవేక్షణలో హుండీల లెక్కింపు చేపట్టారు. గత పదిరోజుల్లో నగదు రూపంలో ఈ ఆదాయం వచ్చినట్లు కమిటీ తెలిపింది. మట్టితో చేసిన ఈ భారీ విగ్రహం ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన మట్టి విగ్రహంగా నిలిచి భక్తులను మరింత ఆకట్టుకుంది. ఖైరతాబాద్ గణేశుడి ఎత్తు మాత్రమే కాదు, ఆకారమూ అత్యంత ప్రత్యేకమనే చెప్పాలి. గడిచిన 70 ఏళ్లుగా వివిధ రూపాల్లో దర్శనమిస్తున్నాడు ఖైరతాబాద్ బొజ్జ గణపయ్య. 2014 నాటికి 60 అడుగుల ఎత్తుకు చేరిన గణపతి రూపాన్ని ఏటా ఒక అడుగు తగ్గించాలని కమిటీ నిర్వాహకులు భావించారు. అలా 2018 వరకు ఒక్కో అడుగు తగ్గిస్తూ 55 అడుగులకు తీసుకువచ్చారు. తిరిగి భక్తుల కోరిక మేరకు 2019లో అత్యధికంగా 61 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేయటం విశేషం.

**నేడు ఉదయం శోభాయాత్ర**

గతేడాది 63 అడుగుల వినాయకుడు ఖైరతాబాద్ భక్తులకు కనువిందు చేశాడు. ఇక ఈ ఏడాది 70 ఏళ్లను పురస్కరించుకుని ఏకంగా 70 అడుగుల ఎత్తులో శ్రీ సప్తముఖ మహా శక్తి గణపతిగా భక్తులకు దర్శనమిచ్చారు. మంగళవారం ఉదయం సుమారు 7 గంటలకు పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం, సెన్సేషన్ థియేటర్ మీదుగా తెలుగు తల్లి ఫ్లై ఓవర్ పక్క నుంచి ట్యాంక్ బండ్‌పైకి చేరుకోనున్నారు బొజ్జ గణపయ్య. ఈ నేపథ్యంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

**బాలాపూర్ వేలంపాటలో నిబంధనలు**

మరోవైపు బాలాపూర్ గణేశ్ లడ్డూ వేలంపాట 30 ఏళ్లు పూర్తి చేసుకుంది. తాజాగా వేలంపాట ప్రక్రియలో ఉత్సవ కమిటీ కొత్త నిబంధనను తెచ్చింది. లడ్డూ వేలంపాట పోటీదారులు ముందస్తుగా నగదు డిపాజిట్ చేయాలని నిర్ణయించింది. గ్రామస్థుల నుంచి లడ్డూ వేలం పాటకు తీవ్రమైన పోటీ ఉన్నందున ఈ నిబంధన తీసుకొచ్చినట్లు నిర్వాహకులు వెల్లడించారు. 2023లో బాలాపూర్ లడ్డూ రికార్డు స్థాయిలో రూ.27 లక్షలు పలికింది. స్థానికేతరుడైన దాసరి దయానంద్‌రెడ్డి లడ్డూను దక్కించుకున్నారు. ఈ ఏడాది రూ.30 లక్షలు పలుకుతుందని అంచనా వేస్తున్నారు.

# జమిలి ఎన్నికలు అసాధ్యం

- రాజ్యాంగం ప్రకారం సాధ్యం కాదు
- కనీసం ఐదు సవరణలు అవసరం
- కాంగ్రెస్ నేత చిదంబరం కీలక వ్యాఖ్యలు

**వారధి న్యూస్, న్యూఢిల్లీ:**



జమిలి ఎన్నికలపై కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ కేంద్రమంత్రి చిదంబరం సంచలన వ్యాఖ్యలు చేశారు. ఒకే దేశంఒకే ఎన్నికలు అసాధ్యమని ఆయన వ్యాఖ్యానించారు. కేంద్రంలోని మోదీ సర్కార్ జమిలి ఎన్నికలకు సన్నాహాలు చేస్తున్నట్లు వార్తలు వెలువడుతున్న తరుణంలో చిదంబరం ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. చిదంబరం మీడియాతో మాట్లాడారు. ప్రస్తుతం రాజ్యాంగం ప్రకారం అది సాధ్యం కాదని.. కనీసం ఐదు రాజ్యాంగ సవరణలు అవసరం అని ఆయన చెప్పుకొచ్చారు. లోక్‌సభలోగానీ.. రాజ్యసభలోగానీ రాజ్యాంగ సవరణలు ఆమోదించే బలం మోదీ ప్రభుత్వానికి లేదని ఆయన వెల్లడించారు. ఒకే దేశంఒకే ఎన్నికలు ప్రతిపాదనను ఇండియా కూటమి పూర్తిగా వ్యతిరేకిస్తుందని చిదంబరం చెప్పారు. ఒకే దేశం ఒకే ఎన్నికలు ప్రతిపాదన బీజేపీ లోక్‌సభ ఎన్నికల మేనిఫెస్టోలో కీలకంగా ఉంది. గత నెల స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలోనూ ప్రధానమంత్రి మోదీ ఈ అంశాన్ని ప్రస్తావించారు. తరచూ జరిగే ఎన్నికలు దేశ ప్రగతికి అవరోధమవుతాయని అన్నారు. జమిలి ఎన్నికల నిర్వహణపై మోదీ 2.0 ప్రభుత్వంలో మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఆధ్వర్యంలో కమిటీ వేసింది. ఈ కమిటీ దేశ వ్యాప్తంగా ఉన్న పార్టీలతో సమావేశం నిర్వహించి అభిప్రాయాలు సేకరించింది. ఇందుకు సంబంధించిన నివేదికను 2024 లోక్‌సభ ఎన్నికలకు ముందు రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు అందజేశారు.

# తెలంగాణ ప్రజాపాలన దేనికోసం

- ఎవరికి భయపడి విమోచన దినోత్సవం పేరు మార్పు
- తెలంగాణ చరిత్రను కనుమరుగు చేస్తున్నారు
- కేంద్ర మంత్రి బండి సంజయ్
- మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్

**వారధి, స్టేట్ బ్యూరో:**



తెలంగాణ ప్రజాపాలన దేనికోసం, ఎవరికి భయపడి తెలంగాణ విమోచన దినోత్సవం పేరుతో అధికారికంగా ఉత్సవాలు నిర్వహించడం లేదని కేంద్రహోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు. పేరు మార్చి తెలంగాణ చరిత్రనే కనుమరుగు చేస్తున్నారని, నిజాంపై పోరాడి ప్రాణాలర్పించిన వారి త్యాగాలను అవమానిస్తున్నారని పేర్కొన్నారు. అందుకే తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ కార్యక్రమానికి తాను హాజరు కావడం లేదన్నారు. కాంగ్రెస్‌కు చేతనైతే తెలంగాణ విమోచన దినోత్సవం పేరుతో ఉత్సవాలు నిర్వహిస్తే తప్పకుండా తానే హాజరవుతా అన్నారు. వారికి చేతకాకుంటే కేంద్రం పరేడ్ గ్రౌండ్‌లో అధికారికంగా నిర్వహిస్తున్న తెలంగాణ విమోచన దినోత్సవానికి హాజరు కావాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే హైదరాబాద్‌లో సర్దార్ వల్లభాయి పటేల్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామన్నారు.

**బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండూ ఒక్కటే..**

సచివాలయం వద్ద రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటు కాంగ్రెస్ రాజకీయ డ్రామాలకు నిదర్శనమని ఆరోపించారు. దమ్ముంటే ఆరు గ్యారంటీలపై శ్వేత పత్రం విడుదల చేయాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు రెండూ ఒకటేనని లోపాయికారీ ఒప్పందాలతోనే కాలం వెళ్లదీస్తున్నాయని ఆరోపించారు. కావాలనే హైడ్రా, విగ్రహాల పేరిట రోజుకో లొల్లి పెట్టుకొని, ఆరు గ్యారంటీలను పక్కదారి పట్టిస్తున్నారని మండిపడ్డారు. కేజ్రీవాల్ సీఎం పదవికి రాజీనామా చేయడంపై ఇక్కడ కేసీఆర్ కుటుంబం ఖాళీగానే ఉంది కదా, ఆయన కుటుంబంలో ఎవరికో ఒకరికి ఆ పదవి ఇస్తారేమో అని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. లిక్కర్ స్కాం కేసులో ఇరు కుటుంబాలకు మంచి సాన్నిహిత్యం ఉందని ఎద్దేవా చేశారు.

**యోధుల పోరాటంతోనే తెలంగాణకు విముక్తి**

సికింద్రాబాద్, మంగళవారం పరేడ్ మైదానంలో జరగబోయే తెలంగాణ విమోచన దినోత్సవానికి సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తయినట్లు మల్కాజ్‌గిరి పార్లమెంటు సభ్యుడు ఈటల రాజేందర్ తెలిపారు. బీజేపీ నాయకులతో కలిసి ఈటల పరేడ్ మైదానంలో జరుగుతున్న ఏర్పాట్లను పర్యవేక్షించారు. అనంతరం నిజం పరిపాలన నుంచి తెలంగాణ విముక్తి కోసం అమరులైన పోరాట యోధుల ఛాయాచిత్ర ప్రదర్శనను తిలకించారు. ఈ సందర్భంగా తెలంగాణ స్వాతంత్రం కోసం అమరులైన పోరాట యోధుల చరిత్రను ఈ జాతి ఎన్నటికీ మరువదని సంతకాల సేకరణ పట్టికలో లిఖించారు. ఎంతోమంది పోరాట యోధుల మూలంగానే నిజాం రజాకారుల నిరంకుశ పాలన నుంచి తెలంగాణ ప్రాంతానికి విముక్తి కలిగిందని, అందుకనే బీజేపీ విమోచన దినోత్సవం జరుపుతుందని అన్నారు. మంగళవారం ఉదయం 8 గంటలకు పరేడ్ మైదానంలో తెలంగాణ విమోచన దినోత్సవాలు ప్రారంభం కానున్నాయని ముఖ్య అతిథిగా కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా హాజరుకానున్నట్టు తెలిపారు. తెలంగాణ విమోచన దినం విషయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడడం వారి అసమర్థతను తెలియజేస్తుందని అన్నారు.

# ప్రపంచ ఫార్మా క్యాపిటల్‌గా హైదరాబాద్

మొదటిపేజీ తరువాయి

ఫార్మా పరిశ్రమల ప్రతినిధులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ హైదరాబాద్ ఇమేజ్ అభివృద్ధికి గడిచిన 30, 40 సంవత్సరాలుగా కృషి చేస్తున్న ఫార్మా పరిశ్రమలకు మరింతగా ప్రోత్సాహం, సకల వసతులను కల్పిస్తూ మరిన్ని పెట్టుబడులు వచ్చే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కృషి చేస్తున్నామని తెలిపారు. త్వరలో హైదరాబాద్‌లో ప్రముఖ ఫార్మా పరిశ్రమలైన లారస్ ల్యాబ్స్, కర్క ల్యాబ్స్ జాయింట్ వెంచర్‌గా సుమారు 300 ఎకరాల్లో రూ.2 వేల కోట్లతో పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చినట్లు మంత్రి శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. వీటి ద్వారా వందలాది మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నట్లు ఆయన తెలిపారు. ప్రపంచ ఫార్మా దృష్టిని మళ్లించడానికి జినోమ్ వ్యాలీకి ఆకర్షించేందుకు అత్యంత ప్రపంచ స్థాయి ప్రమాణాలతో వివిధ దశలలో తీర్చిదిద్దుతున్నామని మంత్రి స్పష్టం చేశారు. హైదరాబాద్‌ను ఫార్మా రంగంలో పెట్టుబడులకు స్వర్గధామంలా తయారు చేసి ఉపాధి అవకాశాలు, రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నామని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. అందుకే ఇవాళ జీనోమ్ వ్యాలీలోని వివిధ ఫార్మా కంపెనీల దిగ్గజాలతో మరిన్ని పెట్టుబడులు రాబట్టే విషయమై చర్చించినట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో టీజీఐఐసీ చైర్మన్ నిర్మలా జయప్రకాశ్ రెడ్డి, ఎండీ విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ గౌతమ్ పోట్రు, ఆయా ఫార్మా కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# నా హత్యకు రేవంత్ కుట్ర..

మొదటిపేజీ తరువాయి

రేవంత్ రెడ్డి చెప్పాలన్నారు. రాష్ట్రంలో సమస్యలపై మాట్లాడుతున్నందుకే తనపై దాడులు చేస్తున్నారా? అని ప్రశ్నించారు. పాడి కౌశిక్ రెడ్డి ఇంటి పైకి తమ వాళ్లే వెళ్లారని సీఎం చెప్పినా.. డీజీపీ, హోం సెక్రటరీ ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డిపై కేసు పెట్టాలని డిమాండ్ చేశారు. గవర్నర్‌ను కలిసే అంశంపై పార్టీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు.

**రేవంత్ నా కాళ్లు మొక్కాడు..**

మేము అధికారంలోకి రాగానే ఏసీపీ, సీఐ సంగతి చూస్తామని బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి వార్నింగ్ ఇచ్చారు. నా వీపు చింతపండు అయిందని సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నాడు.. ఓటుకు నోటు కేసులో రేవంత్ రెడ్డి వీపు చింతపండు అయింది.. సీఎం రేవంత్ రెడ్డి స్థాయి నా స్థాయి కూడా కాదు.. చిల్లర వీధి రౌడీల స్థాయి అంటూ మండిపడ్డారు. రేవంత్ రెడ్డి నా కాళ్ళు మొక్కాడు.. నా కాళ్ళు మొక్కిన తరువాతనే రేవంత్ రెడ్డినీ పీసీసీ అధ్యక్షుడిని చేశామన్నారు. ఇప్పుడు కేసీఆర్ ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డిని గద్దె దించుడు ఖాయం.. చిల్లర గుండాలతో సీఎం రేవంత్ రెడ్డి నాకు ఫోన్ చేయిస్తున్నాడు.. నన్ను చంపుతాం అని బెదిరిస్తున్నారు.. ప్రజల కోసం నేను చావడానికైన సిద్ధంగా ఉన్నా.. నా జోలికి వచ్చిన వారిని ఖతం పెట్టించిన అని పాడి కౌశిక్ రెడ్డి పేర్కొన్నారు.

3
మంగళవారం,
17.09.2024
వారధి
తెలుగు దిన పత్రిక
www.varadhinews.com
GENERAL NEWS
జనరల్ న్యూస్

# టార్గెట్ బాల్ క్రీడాకారుల ఎంపిక



**వారధి న్యూస్, పెబ్బేర్ :**

ఈ నెల 19వ తేదీ గురువారం నాడు మహబూబ్‌నగర్ జిల్లా పరిధిలోని కొయిల్ కొండ ప్రభుత్వం జూనియర్ కళాశాల సమీపంలో గల క్రీడా ప్రాంగణంలోని మైదానంలో ఉదయం 10 గంటలకు టార్గెట్ భాల్ ఉమ్మడి జిల్లా జూనియర్ జట్టు ఎంపిక నిర్వహిస్తున్నట్లు నిర్వహకులు జిల్లా సంయుక్త కార్యదర్శి,జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, ఉమా శంకర్ ఓ ప్రకటన లో తెలిపారు. కావున. ఆసక్తి గల క్రీడాకారులు తమ బోనఫైడ్, బర్త్ సర్టిఫికెట్ ఆధార్ కార్డ్ కుల ధ్రువీకరణ పత్రంతో హాజరుకావాలని వారు క్రీడాకారులకు తెలియజేశారు.

## భగత్ సింగ్ యూత్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహా గణపతి వేడుకలు



**వారధి న్యూస్ హైదరాబాద్ :**

బౌద్ధ నగర్ డివిజన్ పార్సిగుట్ట సంజీవపురంలో భగత్ సింగ్ యూత్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 45వ గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జయ భారతి హరజన సేవ సంఘము కమిటీ గణేష్ పూజలో పాల్గొని, అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఉష కమిటీ సంఘం నాయకులను ఘనంగా సన్మానించారు.

# గ్రేటర్ హైదరాబాద్ నిమజ్జనానికి సర్వం సిద్ధం

- గ్రేటర్ లో 465, ట్యాంక్ బండ్ పై 38 క్రేన్లు ఏర్పాటు
- జిహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి



**వారధి న్యూస్ హైదరాబాద్ :**

గ్రేటర్ హైదరాబాదు లో నేడు గణేష్ నిమజ్జనం నేపథ్యంతో జిహెచ్ఎంసి, ట్రాఫిక్ పోలీసుల సమన్వయంతో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని కమిషనర్ ఆమ్రపాలని తెలిపారు. హుస్సేన్ సాగర్ వద్ద నిమజ్జన కార్యక్రమాలను పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ 15,000 మంది జిహెచ్ఎంసి సిబ్బంది , అధికారులు నిమజ్జనం పనుల్లో పాల్గొనటానికి సిద్ధంగా ఉన్నారు అని తెలిపారు . గ్రేటర్ పరిధిలో 465 క్రెన్స్, ట్యాంక్ బండ్ పై 38 క్రెన్స్ అందుబాటులో ఉంచామని వెల్లడించారు . నిమజ్జనం రోజు గ్రేటర్ హైదరాబాద్ జిహెచ్ఎంసి అన్ని జోన్ల ఆఫీసర్లు అందుబాటులో ఉంటారని తెలిపారు. నిమజ్జన ఏర్పాట్లు అని శాఖల సమన్వయంతో పూర్తి చేశామని తెలిపారు.

# బీబీనగర్ పెద్దచెరువును పరిశీలించిన సీపీ సుధీర్ బాబు



**వారధి న్యూస్, బీబీనగర్:**

గణేష్ నిమజ్జనోత్సవం సందర్భంగా బీబీనగర్ పెద్ద చెరువులో గణపతి విగ్రహాలను నిమజ్జనం చేయడానికి అవసరమైన ఏర్పాట్లను రాచకొండ పోలీసు కమిషనర్ జి.సుధీర్ బాబు సోమవారం పరిశీలించారు. చెరువు దగ్గరికి వచ్చి అక్కడ తీసుకోవాల్సిన చర్యలపై ఆయన పోలీసు అధికారులకు తగు సూచనలు ఇచ్చారు. ఎక్కడా ఏవిధమైన అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా జాగ్రత్త వహించాలని అధికారులను ఆదేశించారు. కమిషనర్ తో పటు డీసీపీ రాజేష్ చంద్ర, అదనపు డీసీపీ సీహెచ్. లక్ష్మీనారాయణ, ఏసీపీ ఈ. రవికిరణ్ రెడ్డి, భువనగిరి జోన్ పరిధిలోని అందరు పోలీసు అధికారులు హాజరయ్యారు.

## గట్టుకడి కృష్ణ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే కూచకుల్ల




**వారధి న్యూస్, బిజినపల్లి :**

మండల పరిధిలోని లట్టుపల్లి గ్రామానికి చెందిన గట్టుకడి కృష్ణ ఇటివల గుండెపోటుతో మరణించినారు. వారి కుటుంబానికి మనోధైర్యం చెప్పి పిల్లల చదువులకు గురుకుల సీట్లు ఇప్పిస్తానని భరోసా ఇచ్చినారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు మారేపల్లి చంద్ర గౌడ్, గడ్డం రామచంద్రయ్య, గ్రామస్తులు ప్రేమ్ నాయక్, జి నారాయణ, గోపాల్ నాయక్ తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# రక్తదానం, విద్యాదానం రెండు గొప్ప దానాలు

**వారధి న్యూస్, మహబూబ్ నగర్:**

రక్తదానం మరియు విద్యాదానం రెండు గొప్ప దానాలు, వీటిని మించిన దానం మరొకటి లేదని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి గారు అన్నారు. ఈ రోజు "మహబూబ్ నగర్ టీం సోషల్ వర్కర్స్ వెల్ఫేర్ సొసైటీ" ఆధ్వర్యంలో మిలాద్ ఉన్ నబి పండుగను పురస్కరించుకుని అల్మాస్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ఉచిత రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, రక్తదానం అన్ని దానాల కన్నా మిన్న అని, అత్యవసర సమయంలో రక్తం ప్రాణాలను కాపాడుతుందని, విద్యాదానం ద్వారా ఎందరో జీవితాలు మెరుగవుతాయని పేర్కొన్నారు. మహబూబ్ నగర్ పట్టణం మంచి పనులలో నెంబర్ వన్‌గా నిలవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రక్తదాతలకు ప్రశంసా పత్రాలు అందించి, నిర్వాహకులను ఘనంగా సన్మానించారు. రెడ్ క్రాస్ సభ్యులకు, నిర్వాహకులకు మెమొంటోలు అందజేశారు. కార్యక్రమంలో మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొ




# రైతు భరోసా నిధులను వెంటనే విడుదల చేయాలి


**– సిపిఎం జిల్లా కార్యదర్శి పర్వతాలు డిమాండు**

**వారధి న్యూస్, బిజినపల్లి :**

బిజినపల్లి మండల కేంద్రంలో సిపిఎం శాఖ మహాసభ మండల నాయకులు శుభకర్ అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సిపిఎం జిల్లా కార్యదర్శి వరదం పర్వతాలు హాజరు కావడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతాంగానికి ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలో నిర్లక్ష్యం చేస్తుందని రైతుబంధును రైతు భరోసాగా మార్చి ఎకరాకు 15000 ఇస్తానన్న రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు మొదటి విడత రైతు భరోసా నిధులు విడుదల చేయకపోవడంతో రైతులకు పెట్టుబడి సాయం అందక అప్పులపాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పంటలు సాగు చేసుకుంటున్నటువంటి ప్రతి రైతుకు రైతు భరోసా నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు అదే విధంగా రైతు రుణమాఫీ పూర్తి స్థాయిలో అమలు చేయకపోవడం వల్ల రైతాంగం ఆందోళనలో ఉన్నారని ఏ గ్రామంలో కూడా పూర్తిస్థాయిలో అమలు కాలేదని రెండు లక్షలకు పైగా ఉన్న రుణాలను ఎప్పుడు మాఫీ చేస్తారో తెలియక రైతాంగం ఇబ్బందులు పడుతున్నారని రాష్ట్ర ప్రభుత్వం నుంచి స్పష్టమైనటువంటి ప్రకటన కూడా లేదని వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి 2 లక్షల పైన ఉన్న రుణాల్లో ఎప్పటిలోపు మాఫీ చేస్తారో స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలన్నీ అమలు చేయాలని లేని పక్షంలో ప్రజలను సమీకరించి ప్రజా ఉద్యమాల నిర్వహించాల్సి వస్తుందని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు కొంపల్లి అశోక్ మండల కార్యదర్శి హనుమంతు శాఖ కార్యదర్శి చంద్రశేఖర్ నాయకులు మల్లేష్ మహమూద్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.




## నేడు ప్రజాపాలన దినోత్సవం



**వారధి న్యూస్ మహబూబ్ నగర్**

నారాయణ పెట్ మద్దూర్ మండల కేంద్రంలోని ప్రజా పరిషత్ కార్యాలయంలో ఉదయం 9:30 గంటలకు ప్రజా పాలన దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో పి నర్సింహా రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ పతాక ఆవిష్కరణ ఉంటుందని, విధిగా మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు ఈ కార్యక్రమ నిర్వహణ లో భాగస్వామ్యం కావాలని కోరారు.

# ఘనంగా ఈద్ మిలాద్ ఉన్ నబీ వేడుకలు

- అన్నదానం ఏర్పాటు చేసిన ముస్లింలు
- వివిధ వేషాదారణలో అలరించిన చిన్నారులు



**వారధి న్యూస్,నాగర్ కర్నూలు జిల్లా బ్యూరో:**

నాగర్ కర్నూల్ జిల్లాలో వ్యాప్తంగా ముస్లిం సోదరులు ముస్లింలు ఈద్ మిలాద్‌ఉన్‌నబి మహ్మద్ ప్రవక్త జన్మ దినాన్ని పురస్కరించుకుని సోమవారం ముస్లింలు భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు.లింగాల మండల కేంద్రం లో జామా మసీదును విద్యుద్దీపాలతో అలంకరించారు.ఆదివారం రాత్రి మసీద్ ఆవరణలో జాగరణ చేసి నాత్, సలాం కార్యక్రమాన్ని నిర్వహించాగ పిల్లలు ఉత్సహంగా పాల్గొన్నారు. ప్రతిభ కనబరిచిన పిల్లలకు గుడ్ లక్ లేడీస్ కార్నల్ రఫీ బహు మతులను వితరణ చేశారు. కొందరైతే సంప్ర దాయ రీతిలో ఉప వాసం ఉన్నారు. ప్రత్యేక ప్రార్థనల అనంతరం మహ్మద్ ప్రవక్త జీవితం ఆయన బోధనలను గుర్తు చేసుకుంటూ ఖురాన్ పఠనం చేశారు. జామా మసీదు ఆవరణలో సోమవారం కులమతాలకు అతీతంగా సామూహిక అన్నదానం చేశారు. ప్రజల్లో శాంతి చేకూరి మనుషులంతా ఐక్యంగా ఉండాలని కోరుతూ ముస్లింలు ప్రార్థనలు నిర్వహించారు. మహ్మద్ ప్రవక్త సందేశం మనలో ప్రతి ఒక్కరిని సామరస్యం, సౌభ్రాతృత్వం మార్గంలో ముందుకు సాగేలా ప్రేరేపి స్తుందని పలువురు వక్తలు అన్నారు. కుల, మతాలకు అతీతంగా పలువు రు నాయకులు ముస్లిం సోదరులకు పండగ శుభా కాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పోలేపల్లి పంచాయితీ లో రికార్డుల టాంపరింగ్

**– ఎంఎల్ఏ జనంపల్లి అనిరుధ్ రెడ్డి**



**వారధి న్యూస్ మహబూబ్ నగర్.**

జడ్చర్ల మండలం లోని పోలేపల్లి పంచాయితీ లో రికార్డులు టాంపరింగ్ చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయనీ ఎంఎల్ఏ జనంపల్లి అనిరుధ్ రెడ్డి అనుమానం వ్యక్తం చేశారు. జిల్లాలోనే అత్యంత కీలకమైన పంచాయితీ లో గత ప్రభుత్వ హయాంలో జరిగిన అక్రమాలను కప్పిపుచ్చుకోవడానికి ప్రయత్నిస్తున్నారని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ఆరోపించారు. ఈ ఉదంతం వివరాల్లోకి వెళ్తే, పోలేపల్లి పంచాయితీ సెక్రటరీ గా శివప్రసాద్ గత ప్రభుత్వ హయాంలో దాదాపు నాలుగున్నర ఏళ్ల పాటు పని చేశారు. ఆయన సెక్రటరీ గా కొనసాగిన కాలం లో పంచాయతీ లో కోట్లాది రూపాయల లావాదేవీలు జరిగాయి. వీటిలో అక్రమాలు చోటు చేసుకున్నాయనే ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలోనే శివప్రసాద్ ను పోలేపల్లి నుంచి బదిలీ చేసి ఆయన స్థానంలో లక్ష్మీ నారాయణ ను సెక్రటరీ గా నియమించగా ఆయన పోలేపల్లి పంచాయితీ సెక్రటరీ గా గత జూలై నెల 20 వ తేదీన బాధ్యతలు చేపట్టారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం కొత్త సెక్రటరీ బాధ్యతలు చేపట్టిన వెంటనే పాత సెక్రటరీ పంచాయితీ కి సంబంధించిన రికార్డులు అన్నింటినీ కొత్త సెక్రటరీ కి అప్పగించాలసి ఉండగా శివప్రసాద్ ఇప్పటి వరకూ ఆయనకు రికార్డులు అప్పగించలేదు. ఈ విషయం గా లక్ష్మీ నారాయణ జిల్లా పంచాయితీ అధికారి ఫిర్యాదు చేసినా రికార్డుల అప్పగింతకు ఇప్పటి వరకూ ఎలాంటి చర్యలు తీసుకోలేదు. తాను కూడా ఈ విషయంలో వెంటనే చర్యలు తీసుకోవాలని జడ్చర్ల ఎంపీడీవో కు చెప్పినా ఇప్పటి దాకా ఎంపీడీవో కూడా ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి సోమవారం మీడియా కు విడుదల చేసిన ప్రకటన లో తెలిపారు. ఈ వ్యవహారంలో ఎంపీడీవో స్పందించకపోతే ఆయనపై కూడా చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తానని చెప్పారు. పోలేపల్లి పంచాయితీ లో గత నాలుగున్నర ఏళ్ల కాలంలో ఆరుకోట్ల దాకా ఆర్థిక లావాదేవీలు జరగ్గా వాటిలో అక్రమాలు జరిగినట్లు తనకు ఫిర్యాదులు అందాయని వెల్లడించారు. గతంలో జరిగిన అక్రమాలను కప్పిపుచ్చుకోవడానికి రికార్డులను టాంపరింగ్ చేయడానికే రికార్డులను కొత్త సెక్రటరీ కి ఇవ్వడం లేదని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. అందుకే గత ఐదేళ్ల కాలంలో పోలేపల్లి పంచాయితీ లో జరిగిన ఆర్థిక లావాదేవీల పై విజిలెన్స్ అధికారులకు కూడా ఫిర్యాదు చేయనున్నట్లు అనిరుధ్ రెడ్డి వివరించారు. ఇప్పటికైనా పోలేపల్లి పంచాయితీ రికార్డులు కొత్త సెక్రటరీ కి అప్పగించడానికి సంబంధిత అధికారులు తక్షణం చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అనిరుధ్ డిమాండ్ చేశారు.


**శృతి మరణం పై లోతుగా దర్యాప్తు:**

గచ్చిబౌలి లోని రెడ్ స్టోన్ హోటల్ లో సోమవారం అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన జడ్చర్ల కు చెందిన నర్సింగ్ విద్యార్థిని శృతి మృతిపై లోతుగా దర్యాప్తు చేయాలని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి పోలీసు అధికారులను కోరారు. జడ్చర్ల కు చెందిన శృతి మృతిపై ఎమ్మెల్యే గచ్చిబౌలి పోలీసుల తో మాట్లాడి సంఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు. శృతి మృతిపై ఆమె తల్లితండ్రులు అత్యాచారం, హత్య గా అనుమానిస్తున్న నేపథ్యంలో ఈ సంఘటన పై లోతుగా దర్యాప్తు చేసి శృతి కుటుంబానికి న్యాయం చేయాలని అనిరుధ్ రెడ్డి పోలీసు అధికారులను కోరారు.

# ప్రజల పక్షాన పోరాడేది కమ్యూనిస్టులే

**వారధి న్యూస్, రేవల్లి :**

నాడు , నేడు ఏనాడైనా ప్రజల పక్షాన నిలబడి పోరాడేది కమ్యూనిస్టులేనని సిపిఐ జిల్లా కార్యదర్శి కె విజయ రాములు అన్నారు. రేవల్లి మండలం తలుపునూరు లో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను నిర్వహించారు. అరుణ పతాకాన్ని ఆవిష్కరించి, తెలంగాణ సాయుధ పోరాట యోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. 70 ఏళ్ల క్రితం నిజాం నవాబు, రజాకర్ల, భూస్వాముల పీడనలో నలిగిపోతున్న తెలంగాణ ప్రజలలో చైతన్యం రగిలించింది కమ్యూనిస్టులే ఉన్నారు. ఫలితంగా వెట్టి చాకిరి చేస్తున్న సామాన్య ప్రజలు తుపాకులు చేతబట్టి వీరులై పోరాడారన్నారు. భూస్వాములను తరిమికొట్టి, వారి కబంధ హస్తాల్లో ఉన్న భూమిని పేదలకు పంచారన్నారు. వెట్టి చాకిరి నుంచి విముక్తి కావటమే గాక తెలంగాణ భారత దేశంలో విలీనానికి కారకులయ్యారన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన పాలకుల వైపల్యం వల్ల వారి ఆశయాలు నెరవేరలేదన్నారు. తిండికి రేషన్ కార్డు కోసం, నిలువ నీడ కోసం ఇళ్ల స్థలాలు, ఇళ్ల కోసం, ఆర్థిక ఆసరాకు పించన్ల కోసం ప్రజలు ఎదురు చూడాల్సిన నేడు కొనసాగుతోందన్నారు. కమ్యూనిస్టులు ప్రజలను చైతన్యం చేసి పోరాటాలు సాగిస్తున్నారన్నారు. వరంగల్, హైదరాబాద్, మల్కాజ్గిరి తదితర జిల్లాలలో సిపిఐ భూ పోరాటాలు, గుడిసెల పోరాటాలు చేస్తోందన్నారు. దేశాన్ని సంపన్నులకు కట్టబెడుతున్న బిజెపికి ఇతర పాలక ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్యవంతం చేయాల్సిన బాధ్యత కమ్యూనిస్టులపైనే పడిందన్నారు. హక్కుల కోసం న్యాయం కోసం పోరాటాలకు ప్రజలు సిద్ధం కావాలని కోరారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, జె. చంద్రయ్య, కే శ్రీరామ్, జె రమేష్, గోపాలకృష్ణ, కుతుబ్, మహేష్, లక్ష్మీనారాయణ, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.




## ట్యాంక్ బండ్ పై నిమజ్జనానికి 600 ఆర్టిసి ప్రత్యేక బస్సులు

**– ఆర్టీసీ ఎండి సజ్జనార్ వెల్లడి**



**వారధి న్యూస్ హైదరాబాద్ :**

నేడు జరగబోయే గణపతి నిమజ్జనం సందర్భంగా హైదరాబాదులో 600 ఆర్టీసీ ప్రత్యేక బస్సులను నడిపిస్తున్నట్టు ఆర్టిసి ఎండి సజ్జనార్ తెలిపారు. జిహెచ్ఎంసి పరిధిలో ఒక్కొక్క డిపో నుంచి 1530 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ ప్రత్యేక సదుపాయాన్ని వినియోగించుకొని నిమజ్జనం ఉత్సవంలో పాల్గొనాలని భక్తులకు విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా మిలాద్ ఉన్ నబి వేడుకలు



**వారధి న్యూస్, పెబ్బేర్ :**

మహమ్మద్ ప్రవక్త జయంతి (మిలాద్ ఉన్ నబీ) పురస్కరించుకుని సోమవారం పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలో జమే మస్జీద్ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జమే మస్జీద్ కమిటీ అధ్యక్షుడు ఎండి, అప్సర్ మాట్లాడుతూ.. ప్రపంచ శాంతికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రవక్త సందేశాలు మానవాళికి అవసరమన్నారు. మానవులందరు కులమతాలకతీతంగా సోదర భావంతో కలిసి మెలసి జీవనం గడపాలని ప్రవక్త బోధించారని వివరించారు.ఈ కార్యక్రమంలో మజీద్, హారున్ రషీద్, ఉమర్, యూత్ సభ్యులు బద్రుద్దీన్, అతీఖ్ పాష,అసద్, సల్మాన్, అఫ్జల్, గౌస్, ఫక్రు తదితరులు పాల్గొన్నారు.



www.varadhinews.com
వారధి
తెలుగు దిన పత్రిక
GENERAL NEWS
జనరల్ న్యూస్

# సెవెన్ హిల్స్ ప్లాజాలో బొజ్జ గణపయ్య వేడుకలు



**వారధి న్యూస్, హైదరాబాద్ :**

సికింద్రాబాద్ సీతాఫల్ మండి, డివిజన్ నామాల గుండు సెవెన్ హిల్స్ ప్లాజా అపార్ట్మెంట్ లో శ్రీ గణేష్ నవరాత్రి ఉత్సవాల ఘనంగా నిర్వహించారు. గణేష్ మండపం ముందు ప్రతి రోజు సాంప్రదాయాన్ని నృత్యాలు, ఆట, పాటలతో కోలాహలంగా కొనసాగిందని కమిటీ నెంబర్ తెలిపారు. ప్రతి సంవత్సరం ఈ గణేష్ నవరాత్రి ఉత్సవాలను అపార్ట్మెంట్ వాసులము అందరము ఒకే కుటుంబ సభ్యుల గా కలిసి ఎంతో ఘనంగా నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందని వెల్లడించారు . ఈ వేడుకల లో చిన్నారుల కేరింతలతో, భక్తి పాటలతో ఆ గణనాథుని పూజలు నిర్వహించామని తెలిపారు. ఆ మహాగణపతి ఆశీస్సులు మా అపార్ట్మెంట్ లో ని కుటుంబాల పై ఉండాలని కోరుకున్నామ అని తెలిపారు

# వేలం పాటలో గణేష్ లడ్డును దక్కించుకున్న జర్నలిస్ట్ రమేష్ తులసి దంపతులు

**వారధి న్యూస్, హైదరాబాద్ :**



కొంపల్లి గుండ్ల పోచంపల్లి ది నైబర్ హుడ్ విల్లాస్ లో ఏర్పాటుచేసిన వినాయక నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా ప్రతి సంవత్సరం గణేష్ చేతి లో తొమ్మిది రోజులు పూజలు అందుకున్న లడ్డూను వేలం పాట వేయడం ఆనవాయితీగా వస్తుంది. ఈ సంవత్సరం కూడా గణేష్ లడ్డును వేలం పాట వేశారు. వేలం పాట లో 31 నెంబర్ విల్లాస్ కు చెందిన సీనియర్ రిపోర్టర్ కె. బి.రమేష్, తులసి దంపతులు రూ 2.40 లక్ష లకు కైవసం చేసుకున్నారు. 284 విల్లాస్ సముదాయంలో లడ్డును వరుసగా మూడవ సారి కైవసం చేసుకోవడం మా అదృష్టం గా భావిస్తున్నామని తెలిపిన దంపతులు . గతంలో తమ కూతురు క్వాలిగ్జా ఓవర్సీస్ ఎడ్యుకేషన్ ఎండీ గీతిక ఈ మహా గణేష్ ఆశీస్సులతో పెద్ద ప్రమాదం నుండి బయట పడిందని తెలిపారు. ఆ మహా గణపతి ఆశీస్సులు మా కుటుంబం పై ఉండి, ఈ సంవత్సరం మా అమ్మాయి వివాహం కావాలని ఆ గణనాథున్ని వేడుకున్నట్లు వారు తెలిపారు. భక్తి శ్రద్ధలతో ఈ విల్లాస్ లో అందరం కలసికట్టుగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించామని తెలిపారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదాలు తెలిపిన రమేష్, తులసి దంపతులు

# దేవాలయ నిర్మాణానికి నిధులు మంజూరుకు ఎమ్మెల్యేకు వినతి పత్రం



**వారధి న్యూస్, బిజినపల్లి :**

మండల పరిధిలోని లట్టుపల్లి గ్రామంలోని చిన్నపీరు తాండ దేవాలయ నిర్మాణానికి నిధులు మంజురు చేయాలని గ్రామ ప్రజలు ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మూడవత్ గోవిందు నాయక్, శ్రీను, వాలియా నాయక్, ప్రేమ్ లాల్. వి పాండు నాయక్, ఆర్. కృష్ణ.దేవ నాయక్, ఇ. నారాయణ, ఆర్. బికియ్య, వి. చంద్రు, వి. పాండు, మూడవత్ దీపక్, ఆర్. గోపాల్ నాయక్, వి. మంగీలాల్ నాయక్,కృష్ణ ప్రసాదు, ఆర్. గోపాల్, వి. మునీందర్ మాజీ ఎంపిటిసిలు మారేపల్లి చంద్ర గౌడ్ గడ్డం రామచంద్రయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పంతుల తిరుపతిరెడ్డి, కమతం శ్రీనివాస్ రెడ్డి, శేఖర్ రెడ్డి, సాయి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దురూద్ ఖాన అదనపు ప్రార్థన గదుల నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన

**వారధి న్యూస్, మహబూబ్ నగర్:**



పట్టణం లోని ఫైర్ స్టేషన్ దగ్గర అదనపు ప్రార్థన గదుల నిర్మాణానికి సంబంధించి "దురూద్ ఖాన" కు మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని శంకుస్థాపన చేశారు. అనంతరం మిలాద్ ఉన్ నబి సందర్భంగా జరిగిన మహిళల ప్రార్థన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, మరియు మున్సిపల్ చైర్మన్ తో కలిసి ఆయన పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చాలా మందికి ఇల్లు గడవడమే కష్టంగా ఉంటుందని, ప్రతి ఇంట్లో ఉండే ముగ్గురు నలుగురు పిల్లల కడుపు నింపేందుకు మీరు చేస్తున్న కష్టం వర్ణనాతీతం అని, కాబట్టి మీ పిల్లలు ఉన్నత చదువులు చదివించి, మంచి భవిష్యత్తు కు బాటలు వేయాలని ఆయన సూచించారు. అందుకే తెలంగాణ రాష్ట్రంలో విద్యా వ్యవస్థ అభివృద్ధికి 21 వేల కోట్ల రూపాయలు కే టా యిం చ డం జరిగింది అని ప్రతి పాఠశాలలో మౌళిక వసతులను కల్పించామని, కొత్తగా 11000 మంది ఉ పా ధ్యా యు ల నియామకం కూడా చేపట్టినట్లు ఆయన చెప్పారు. ఎనిమిది నుంచి 10 వతరగతి వరకు చదివే విద్యార్థులకు ఎవరైనా ఉన్నత విద్య చదివిన వారు ట్యూషన్ చెప్పగలిగితే వారికి డిజిటల్ బోర్డు మరియు డిజిటల్ టెక్స్ బుక్స్ అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్రీమతి విజయేందిర బోయి, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, సాదుల్లా , కౌన్సిలర్ మునీర్ , తన్వీర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీలను అమలు చేస్తున్న కాంగ్రెస్ సర్కార్..

**–కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు గజ్జల శివారెడ్డి**

**వారధి న్యూస్, నాంపల్లి :**



సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలలో భాగంగా ఇటీవల రూ.500కే గ్యాస్ సిలిండర్ పథకాన్ని అమల్లోకి తీసుకువచ్చింది. ఈ సందర్భంగా, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు గజ్జల శివారెడ్డి, రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఆదివారం నాంపల్లి మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడిన గజ్జల శివారెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం హామీల మేరకు గృహ జ్యోతి పథకం కింద ప్రతి కుటుంబానికి 250 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, అలాగే రూ.500 కే గ్యాస్ సిలిండర్ పథకాలను ప్రవేశపెట్టినట్టు చెప్పారు. మిగిలిన పథకాల అమలుకు కూడా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని పేర్కొన్నారు. ఇదే స మ యం లో ము ను గో డు ని యో జ క వ ర్గ శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్థానిక సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించడానికి కృషి చేస్తున్నారని, మండలంలోని 32 గ్రామాల అభివృద్ధి కోసం గ్రామ కమిటీలు ఏర్పాటుచేయడంతో ప్రజలు సహకరించారని తెలిపారు.

# ఓటర్ల మార్పులకు దరఖాస్తు స్వీకరణ

**నాంపల్లి ఎంపీడీఓ మేరి స్వర్ణ కుమారి**

**వారధి న్యూస్, నాంపల్లి:**

తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం వారి నోటిఫికేషన్ ప్రకారం గ్రామపంచాయతీ రెండవ సాధారణ ఎన్నికల కొరకు నాంపల్లి మండలంలోని 32 గ్రామ పంచాయతీలో డ్రాఫ్ట్ ఓటర్ లిస్ట్ పబ్లికేషన్ విడుదల చేయనైనది. స్థానిక ప్రజల ఓటర్ లిస్టులో ఒక వార్డుకు బదులుగా మరొక వార్డులలో తమ పేర్లు నమోదు అయినట్లు పలువురు అభ్యంతరాలు వ్యక్తం చేశారు. అందుకు ఎంపీడీవో ను వివరణ కోరగా ఓటర్ లిస్ట్ కు సంబంధించి ఓటర్లకు ఏమైనా అభ్యంతరములు ఉన్నచో ఈ నెల14 నుండి 22 వరకు మార్పులు, చేర్పులు చేసుకోవడానికి స్థానిక గ్రామపంచాయతీ లేదా ఎంపీడీఓ కార్యాలయంలో ధరఖాస్తులు సమర్పించాలని నాంపల్లి మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి మేరి స్వర్ణ కుమారి ఒక ప్రకటనలో తెలిపారు. ఓటర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలని తెలిపారు.

# కుక్కల బెడద నుండి విముక్తి కల్పించండి

- **షాద్ నగర్ విజయనగర్ కాలనీలో శునకాల బీభత్సవం**
- **శునకాల నియంత్రణకు మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టాలని ప్రజల విజ్ఞప్తి**

**వారధి న్యూస్, షాద్ నగర్ :-**



గత కొంతకాలం నుండి షాద్ నగర్ పట్టణ కేంద్రం లోని విజయనగర్ కాలనీలో శునకాలు గుంపులు గుంపులుగా సమూహంగా ఏర్పడి దారి గుండా నడిచే ప్రజలపై దాడికి పాల్పడుతున్నాయని కాలనీవాసులు వాపోతున్నారు.విద్యార్థులు, కాలనీ వాసులు బయటికి రావాలంటే భయాందోళనకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో కుక్కల బెడదను నివారించాలని పలుమార్లు పురపాలక సంఘానికి ఫిర్యాదు చేసినా పట్టించుకునే నాథుడే కరువయ్యాడని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలోని పలు కాలనీలలోని కుక్కలు వీరంగం సృష్టిస్తున్నాయి.కుక్కల దాడిలో ప్రాణాలు పోతే కూడా అధికారులకు పట్టదా అంటూ మండిపడుతున్నారు.శునకాల బెడద నివారణకు మున్సిపల్ అధికారులు తక్షణమే చర్యలు చేపట్టాలని కోరారు. ఇప్పటికీ పలు కాలనిలలో పదుల సంఖ్యలో కుక్కలకాట్లకు గురయ్యారని తమ ఆవేదనను వెలగక్కారు.వీధి కుక్కల దాడులు రోజు రోజుకు పెరుగుతుండడంతో చిన్నపిల్లలు , విద్యార్థులు, వృద్ధులు రోడ్డు వెంబడి నడవాలంటే జంకుతున్నారు. రాత్రి వేళలో కుక్కలు గుంపులు గుంపులుగా తిరుగుతూ దారి గుండా నడిచే వాహనదారులకు దడ పుట్టిస్తున్నాయి.వీధి కుక్కల బెడద తీవ్ర రూపం దాల్చుతున్న అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోకుండా కనీసం కుక్కలను కట్టడి చేయకుండా చోద్యం చూస్తున్నారని కాలనీవాసులు ఆవేదన వెళ్లగక్కుతున్నారు. కుక్కలను అరికట్టకపోతే మరింత మందికి దాడులకు గురయ్యే ప్రమాదం పొంచి ఉందని కాలనీవాసులు అభిప్రాయాలను వ్యక్తం చేశారు. తక్షణమే మున్సిపల్ అధికారులు కుక్కల బెడద నుండి విముక్తి కల్పించేలా చర్యలు చేపట్టాలని కాలనీవాసులు డిమాండ్ చేస్తున్నారు.

# గుండెపోటుతో యువకుడు మృతి



**వారధి న్యూస్, గండిపేట్ :**

గణేష్ నిమర్జనం సందర్భంగా కేరింతలతో ఉత్సవాలు జరుగుతుండగా, మణికొండ మున్సిపాలిటీలోని అల్కాపూర్‌లో విషాదం చోటుచేసుకుంది. శ్యామ్ అనే సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ స్నేహితులతో ఆనందంగా గడిపి, నిమర్జన కార్యక్రమంలో పాల్గొన్న తరువాత గుండెపోటుతో మరణించాడు. వివరాల్లోకి వెళితే, శ్యామ్ తన స్నేహితులతో కలిసి గణేష్ ఉత్సవంలో డ్యాన్సులు చేస్తూ, పాటలు పాడుతూ సమయాన్ని ఆనందంగా గడిపాడు. లడ్డూ వేలం పాటలో కూడా పాల్గొని బిడ్ వేసి స్నేహితులతో సందడి చేశాడు. కానీ నిమర్జనం ముగిసిన తరువాత ఇంటికి చేరిన శ్యామ్‌కు అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో కుప్పకులిపడి చనిపోయాడు. కుటుంబ సభ్యులు తక్షణమే ఆసుపత్రికి తరలించినా, అప్పటికే ఆయన మరణించినట్లు వైద్యులు ధృవీకరించారు.శ్యామ్ ఇంత వయస్సులో తన కుటుంబ సభ్యులను, స్నేహితులను వదిలి వెళ్లిపోవడంతో వారు శోకసంద్రంలో మునిగిపోయారు.

# స్నేహితుడి భార్య పై అత్యాచార యత్నం,హత్య

**– కొత్తూరు ఘటన మిస్టరీ ఛేదన**

**వారధి న్యూస్, కొత్తూరు:**



కొత్తూరు మండలంలో ఈ నెల 12న జరిగిన భయానక సంఘటనలో సోమవారం కొత్తూరు పోలీసులు కేసు మిస్టరీని ఛేదించారు. స్నేహితుడు ఊరికి వెళ్లిన సమయంలో అతని భార్యపై అత్యాచారయత్నం చేసి, చివరికి ఆమెను హత్య చేసిన నిందితుడిని పోలీసులు రిమాండ్‌కు తరలించారు. శంషాబాద్ ఏసీపీ శ్రీనివాసరావు మీడియాకు ఈ వివరాలను వెల్లడించారు. కొత్తూరు మండలం ఇన్ముల్ నర్వ గ్రామానికి చెందిన రామారావు, యాదమ్మ దంపతులు కూలీ పని చేసుకుంటూ జీవనం సాగించేవారు. రామారావు స్నేహితుడు బాబురావుతో వారి పరిచయం కూలీ పనిలో ఏర్పడింది, వారు మంచి స్నేహితులుగా మారారు. ఒక రోజు రామారావు స్వగ్రామానికి వెళ్లినప్పుడు, బాబురావు ఇంట్లో ఎవరు లేని సమయంలో యాదమ్మపై అత్యాచారయత్నం చేశాడు. యాదమ్మ అంగీకరించకపోవడంతో, విషయం బయట పడుతుందనే భయంతో బాబురావు ఆమెను గొంతు నులిపి హత్య చేశాడు. యాదమ్మ కుమార్తె రేణుక అదే రోజు పోలీసులకు ఫిర్యాదు చేసింది. కొత్తూరు సీఐ నరసింహారావు, ఎస్సై శ్రీనివాస్, మరియు వారి బృందం ఈ హత్య కేసు కింద విచారణ చేపట్టి, అనుమానాస్పదంగా తిరుగుతున్న బాబురావును అదుపులోకి తీసుకున్నారు. విచారణలో బాబురావు తన నేరాన్ని ఒప్పుకున్నాడు.ఈ కేసు మిస్టరీని నాలుగు రోజుల్లో ఛేదించిన కొత్తూరు పోలీస్ బృందం సీఐ నరసింహారావు, ఎస్సై శ్రీనివాస్, మరియు ఇతర పోలీసులను రివార్డులతో అభినందిస్తున్నట్లు శంషాబాద్ ఏసీపీ శ్రీనివాసరావు ప్రకటించారు.

# పండగలు మతసామరస్యానికి ప్రతీకలు :ఎమ్మెల్యే మేఘారెడ్డి

**వారధి న్యూస్,వనపర్తి :**



మన సంస్కృతికి సాంప్రదాయాలకు ఆనవాలైన పండగలు మతసామరస్యానికి ప్రతీకలని, పండగలు నిర్వహించుకోవడం వల్ల మనుషుల మధ్య ఐక్యత నెలకొంటుందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. మహమ్మద్ ప్రవక్త జన్మదిన సందర్భంగా ముస్లిం సోదరులు నిర్వహించుకునే "మిలాద్ ఉన్ నబి" సందర్భంగా సోమవారం వనపర్తి పట్టణంలోని గాంధీచౌక్ లో గల మహమ్మదీయ మసీదులో చేపట్టిన ప్రత్యేక ప్రార్థనలో ఆయన పాల్గొని ముస్లిం సోదరులకు పండగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా అందుకు సానుకూలంగా స్పందించి ఆయన త్వరలోనే సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీర్లచందర్, మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, అబ్బుభాకర్ బీన్ మహమ్మద్, అబ్బు ఖాసిం, తస్లీమ్, అస్లాబీన్ ఇస్మాయిల్, కౌన్సిలర్లు ఎల్ఐసి కృష్ణ, భాషా నాయక్ ,నక్క రాములు,అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీశ్, కాంగ్రెస్ మీడియా సెల్ కన్వీనర్ నందిమల్ల చంద్రమౌళి, ముస్లిం సోదరులు ,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.


**బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే మెగా రెడ్డి:**

వనపర్తి పట్టణానికి చెందిన సయ్యద్ అప్సర్ అనారోగ్యంతో మృతి చెందడంతో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సోమవారం కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. అప్సర్ మృతి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. 12వ వార్డు రాజనగరం కు చెందిన మాజీ సర్పంచ్ నారాయణ భార్య రాములమ్మ మృతి చెందిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే రాజనగరం చేరుకొని ఆమె మృతదేహంపై పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె అంతిమయాత్రలో పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను నాయకులను ఏనాటికీ మరువదని నాయకులు కా ర్య క ర్త లు కాంగ్రెస్ పార్టీకి మూలకారకులని పేర్కొన్నారు. కా ర్య క్ర మం లో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీర్లచందర్, మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, భాషా నాయక్, నక్క రాములు,అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్ ,నందిమల్ల చంద్రమౌళి, అబూబకర్ బిన్, అభ్ ఖాసిం, తస్లీమ్, అస్లా బిన్ ఇస్మాయిల్, తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్ట్ హౌజ్ సైట్స్ అండ్ వెల్ఫేర్ కమిటీ రాష్ట్ర సభ్యునిగా శ్రీనివాస్ రావు

**వారధి న్యూస్,వనపర్తి :**



టీయూడబ్ల్యూజే( ఐజేయు) జర్నలిస్ట్ హౌజ్ సైట్స్ అండ్ వెల్ఫేర్ కమిటీ రాష్ట్ర మెంబర్ గా వనపర్తి వెలుగు దినపత్రిక స్టాఫ్ రిపోర్టర్ గా పని చేస్తున్న శ్రీనివాస్ రావు ను రాష్ట్ర అధ్యక్షులు కె.విరహత్ అలీ ప్రకటించారు. సోమవారం నాడు హైదరాబాదులోని బషీర్బాగ్ దేశోద్ధారక భవన్ లో నిర్వహించిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో శ్రీనివాసరావు ను ప్రకటించారు

# తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలు నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి

**– జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్.**

**వారధి న్యూస్, సూర్యాపేట:**

తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ కార్యక్రమాన్ని ఎలాంటి ఇబ్బందులు రాకుండా మినిట్ టు మినిట్ పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించనున్న వేడుకలకు షెడ్యూల్ ప్రకారం వేడుకలు నిర్వహణ జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఇట్టి వేడుకలకు ముఖ్య అతిథిగా తెలంగాణ వెనుకబడిన తరగతుల కమీషన్ ,చైర్మన్ జి. నిరంజన్ ను ప్రభుత్వం నియమించిందని తెలిపారు. ఉదయం 10 గంటలకు ముఖ్య అతిథిచే జాతీయ పతాక ఆవిష్కరణ ఉంటుందని ఆయన పేర్కొన్నారు. అన్ని శాఖల అధికారులు, సిబ్బంది ఉదయం 9 గంగలకు ఐడిఓసి కార్యాలయానికి హజరు కావాలని కలెక్టర్ ఆదేశించారు.

# వనపర్తి లక్ష్మీ గణపతి ఆలయంలో నవరాత్రి ఉత్సవాల ఘనంగా ముగింపు

**వారధి న్యూస్, వనపర్తి :**



వనపర్తి పట్టణంలోని లక్ష్మీ గణపతి ఆలయంలో, న్యూ గంజ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం నవరాత్రి ఉత్సవాల ముగింపు కార్యక్రమం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఉత్సవం స్వామివారి అభిషేకంతో ప్రారంభమైంది, ఆ తరువాత అర్చన, స్వామివారి ఊరేగింపు, చక్రస్నానం నిర్వహించారు. ఈ పూజా మహోత్సవాన్ని జోషి గోపాల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవానికి ప్రముఖ రాజకీయ నాయకులు మరియు సామాజిక ప్రముఖులు హాజరయ్యారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ వా కి టి శ్రీధర్, బి. కృష్ణ, స్థానిక కౌ న్సి ల ర్ భారతీ ప్రేమ్ నాథ్ రెడ్డి, అసోసియేషన్ అధ్యక్షుడు మారం బాలకృష్ణ, కార్యదర్శి రాకాసి శ్రీనివాస్ రెడ్డి, సత్యనారాయణ

# యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ కమిటీ ప్రకటన

**వారధి న్యూస్,సంస్థాన్ నారాయణపూర్ :**

యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ కమిటీని సోమవారం ప్రకటించారు. ఈ ప్రకటనలో సంస్థాన్ నారాయణపురం మండల కాంగ్రెస్ నాయకులకు ప్రముఖ ప్రాధాన్యత లభించింది. కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులుగా మందుగుల బాలకృష్ణ నియమితులయ్యారు, గుత్త ఉమాదేవి, కరెంటోతు బిక్షపతి నాయక్ జిల్లా ప్రధాన కార్యదర్శులుగా నియమించారు. అలాగే,ముద్దంగుల నరసింహ,ఏపూరి సతీష్, నోముల మాధవరెడ్డి లను జిల్లా కార్యదర్శులుగా నియమిస్తూ సోమవారం అధికారిక ప్రకటన జారీ చేశారు.ఈ సందర్భంగా నియమితులైన నాయకులు మాట్లాడుతూ, వారు కాంగ్రెస్ పార్టీకి విధేయంగా పనిచేస్తూ, పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.